# తెలుగు భాషకు ప్రాచీన హోదా పట్ల
# 'తానా' హర్షం

టెక్సాస్ : తెలుగు భాషకు కేంద్రం ప్రాచీన హోదా కల్పించడం పట్ల 'తానా' తాత్కాలిక అధ్యక్షుడు జయరాం కోమటి, కార్యదర్శి ప్రసాద్ తోటకూర హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు తెలుగు ప్రజలకు అందిన అపూర్వ కానుక అని పేర్కొన్నారు. తెలుగు భాషకు ప్రాచీన హోదా కల్పించడంలో తెలుగు యూనివర్సిటీ, అధికార భాషా సంఘం చేసిన కృషి అభినందనీయమన్నారు. మిచిగాన్ యూనివర్సిటీ సహకారంతో 'తానా' తెలుగు కోర్సులు ప్రవేశపెట్టి తెలుగు భాష అభివృద్ధికి తోడ్పడుతోందని వెల్లడించారు.